ఏకలవ్యుడు

కుమారి భారతి

పూజామందిరంనుంచి గాలిలో అలలు అలలుగా తేలి సావడిలోకి వినిపిస్తోం దొక మధుర స్వరం. పేపర్లో తలదూర్చి, సరదాగా 'వరుడు కావాలి' కాలంకేసి చూస్తున్న శేఖర్ దీక్ష విన్నా భిన్నమై చెదరి పలు దిక్కులకీ పరుగెత్తింది. అంగారులో........

కొడుకు మాటలో పడిపోయ్యాడనే అప్రతిష్ఠ విన్న శ్రీధాతువి పరుగులా ఉంది. ఇక్కడ శేఖర్ దీక్ష పరుగు!

యత్నంగానో—అప్రయత్నంగానో చేతులు పేపరును వదిలేశాయి!! కళ్ళు పలు దిక్కులకీ పరుగెత్తి పూజా మందిరంవు దిక్కుగా ఆగిపోయాయి!! చెవులు దోరగిలించి కాస్సేపు నిరీక్షించి కళ్ళు ననుసరించేయి. .

తలకాయ నాగస్వరం విన్న పాము బుర్రలా పూగ సాగింది. ....

శరీరం లేవడంతో ఆ ఆరాత్రు నిశ్చయానికి పడిపోకుండా ఆధారాన్ని కల్పించి శరీరం లేచేందుకు కృషి చేశాయి చేతులు. ..

కాళ్ళు పూజామందిరంవైపు సాగిపోయాయి—
మన స్సెప్పుడో పూజామందిరం చేరుకుంది—
హృదయం ఎప్పటినుండో లయ తప్పకుండా తాళం వేస్తోంది—
ఆత్మ సుశీలా సన్నిధికి చేరి చాలాసేపయ్యింది!
చేరినట్లు నిదర్శనంగా—

కాళ్ళు పూజా మందిరంవు తలుపుల దగ్గరే ఆగిపోయాయి!! కళ్ళకి కనిపిస్తోంది యావత్ప్రపంచం ఆరాధిస్తూన్న దేవి స్వరూపం!!!

వీనులకి అష్టోత్తరం మరీ సుస్పష్టంగా వినిపిస్తోంది—

నాసికా పుటాలు పూదొత్తుల ఘుమాయింపు వల్ల పూజా మందిరంగా చెప్పేయి.

శరీరం తన దేవి గాలులచే పులకరించిపోయింది.

శరీరపు పులకరింపు పలకరింపుకు పెదాలు విడివిడిగా చిన్న మందహాసాన్ని వెలిబుచ్చాయి!!

ధ్వజస్తంభపు మువ్వల గల గలలా ఉంటుంది తన దేవి స్వరం అనుకున్నాడు తను ఓసారి—

మరోసారి—కాదు! పారుతూన్న సెలయేరులా శబ్దంలా ఉంటుంది అని కూడా అనుకున్నాడు—

కానీ—ఇప్పుడనిపిస్తోంది

గర్భగుడిలోని గంటల ధ్వనిలా కూడా ఉంటుంది తన దేవి గంభీర స్వరం! అని ఇటువంటి సృష్టిని సాగించిన పరమాత్మను స్మరిస్తూ—చేతులు రెండూ జోడించి హృదయ పూర్వకంగా భక్తి పురస్సరంగా అంజలి ఘటించి ఆనందంగా కన్నులు మూసుకున్నాడు శేఖర్—

అష్టోత్తరం పూర్తి చేసి కన్నులు తెరచిన సుశీల కొంచెం ఎడంగా గోడనున్న వెంకటే

శ్వరస్వామి దర్పణపు ఫోటోలో తన స్వామి ప్రతిబింబాన్ని చూసి ఉలిక్కిపడి వెనుదిరిగింది!

మైమరపులోఉన్న శేఖరును చూసి పునః మైమరపులో పడిపోయింది సుశీల!! ఆమెకి తిరిగి స్పృహ వచ్చేసరికి—తన చేతులను అతని చేతుల్లోకి తీసికుని, "సుశీ—సుశీ" అని ఖంగారు పడుతూన్న శేఖర్ కనిపించేడు— సంతతంగా కారుతూన్న కన్నీటిని తుడుస్తూ— "హారతి వెలిగించేయి సుశీ! కళ్ళ కద్దుకుంటాను!!" సాధ్యమైనంత త్వరలో పూజ ముగింపు విధానాన్ని సూచించేడు—

"అనుకున్నంతసేపు పూజ సాగలే దీవేళ—" అనుకుని.

"హారతి కనుల కద్దుకుంటున్నారా?" ప్రశ్నించింది సుశీల!

స్వామి పటంలోని తన దేవి ప్రతిబింబాన్నే తిలకిస్తూన్న శేఖర్‌కు కరుణామయుడు—భక్తవరి పాలుడు అయిన వెంకటేశ్వరస్వామి తనదేవేరిని జ్ఞాపకం తెప్పించాడు!!

అలివేలు మంగకి తనూ, సుశీలా కలిసి మొక్కుకున్న మొక్కులూ, విడి విడిగా మొక్కుకున్నవీ మదిలో మెదలగానే దేవీ సహితుడైన దేవ దేవునకు నమస్కరించి హారతిని మౌనంగా కనుల కద్దుకుని చావడిలోనికి నిష్క్రమించేడు శేఖర్—

మొక్కులూ—ముడుపులూ జ్ఞాపకానికి రాగానే గతంలోకి జారిపొయ్యాడు శేఖర్ డ్రాయింగు రూములోని సోఫాలో కూర్చుంటూ......

* * *

గేటు మూసేసి వెను దిరిగింది సుశీల!

"ఇలా పూల మొక్కలమధ్యలోనే ఎప్పుడూ ఉండిపోతే......?" మనస్సులో ఈ వూహ మొదలగానే శరీరం అంతా సంతోషం ప్రాకిపోయింది

ఎంత అదృష్టవంతురాలో భారతి......... ఎంచక్కటి మేడ—ముందు ఈ పూల తోటా మరీ బాగుంది......ఇల్లాంటి పూదోటలో హాయిగా ఉండలేక—ఎందుకోఎప్పుడూ ఏదో దిగులుగానే ఉంటుంది.......

తోటమాలి కా (లే)క పోయినా కనీసం పువ్వుల మధ్య పచ్చని మొక్కల మధ్య తిరుగాడడంలో ఎంత ఆనంద ముంటుందో......అందుకనే అమ్మ వద్దని అంటున్నా వీళ్ళింటికి వచ్చేసిందీసాయంకాలం

సాయంకాలాల్లో—వేసవి రోజుల్లో—

లీలగా సువాసనలు అలముకున్న చల్లటి పిల్ల వాయువుల మధ్య పచార్లు చేస్తూ మొక్క మొక్కనీ—పువ్వు పువ్వునలా పరామర్శిస్తూ పూదోటలో తిరుగాడడంలో ఎంత హాయి......

పచ్చటి మొక్కల మధ్య జీవితబాటలో పూవులు విరజిమ్మిన వూహల మార్గంలో నడుస్తూన్న సుశీల ఎన్నో విషయాలని మరచిపోయింది.... మొట్ట మొదట—తనెక్కడున్నదీ మర్చిపోయింది....

తర్వాత తానెవరయినదో మరిచిపోయింది—

అటుపిమ్మట తనకీ—ఈ తోటకీ గల సంబంధం అసలే మరచిపోయింది......ఇక తను ఏ లోకంలో ఉందో ఎలా గుర్తించుకోగలుగుతుంది?

మనస్సుకి చాలా ఆహ్లాదంగా ఉంది కాబట్టి స్వర్గంలో ఉన్నానను కొన్నట్లుంది ఆమె వాలకం.....

కానీ—

మొక్కల మధ్య లాన్సులో ఓ కుర్చీలో తల వంచుకుని కూర్చుని ఉన్న భారతిని చూస్తూనే—

ఆమె కళ్ళు మొట్టమొదట ఈ పూదోటని స్వర్గంగానూ, అందులోఉన్న భారతిని దురానికి దేవతగానూ వూహించేయి.......

అసలామె భారతి కళ్ళు దిగాలుగా కనిపించేసరికి—"ఛీ—ఛీ—దేవతలు దిగాలుగా ఎందుకుంటారు—భూలోకంలోనైనా భారతిలాంటి వాళ్ళు తప్ప ఎవరోగానీ— దిగాలుగా ఉండరు"...... అని, అసలుకు శుద్ధ వ్యతిరేకంగా అంతమైన మొదటి వూహని దిద్దేసేసరికి అసలు తనే లోకంలో ఉన్నదీ మొట్టమొదటగా తెలుసుకుంది సుశీల.

ఆ తర్వాత ఈ తోట తన స్నేహితురాలిదనీ—

తాను సుశీలనని అటుపిమ్మట—

ఆఖరున తనున్నది భారతీవాళ్ళ పూదోటలో వనీ తెలిసికునేసరికి వేడి నిట్టూర్పు వెలువడిందామె పెదాలనుండి......

విరబూసిన కృష్ణ మందిరం చెట్టంతా వూగుతూ నవ్వడంచూసి మురిసిపోయింది.

మెల్లిగా భారతి దిక్కుగా నడుస్తూ..... "ఈవేళ దేవిగారు తోట పర్యవేక్షణ ఎందుకు చేస్తున్నారో ఎంత వూహించినా నా కర్థమేగావడం లేదు—అయినా భారతీ! పూదోటలో ఉండీ తలవంచుకుని కూర్చుంటే పూల అందాలు నీ కెలా తెలుస్తాయిట? నీ కెదురుగా విరగబడి నవ్వుతూన్న ఆ అందాల టింకిస పువ్వులను చూడు ..... నీవీ వేళ ఇలా వచ్చేవని చిరుగాలికి వంగున్నట్లు నటిస్తూ ఒక దానితో ఒకటి రహస్యంగా నవ్వుకుంటూ చెప్పుకుంటున్నాయి.......ఎదురుగా అందాలు విరజిమ్ముతూన్న వాటన్నిటినీ వదిలి తలవంచుకుంటే ఏం లాభం? తలెత్తు........"నవ్వుతూ లాన్సులో ప్రవేశించేముందు భారతి ఎదురుగా సిమెంటు సోఫాల్లో విరబూసిన టింకిసముందు ఎవరో నవయువకుడూ, అతనికిరు వైపులా ఎవరో పెద్దమనుష్యులూ కనిపించేసరికి చెప్పబోయే విషయాన్ని అక్కడితో ఆపేసి తల నిటు త్రిప్పేసరికి తలవంచుకున్న భారతి వెనకగా వాళ్ళ అమ్మా, మరికొందరు ఆడపరివారాన్నీ చూసి నిర్ఘాంత పోయింది.......

లాన్సులో ప్రవేశ మార్గం గుండా దూరంనుండి భారతి తప్ప మరెవ్వరూ కనపడలేదు.....వాళ్ళంతా మొక్కల మధ్యలో కనుపించ లేదన్నమాట— బహుశా ఇది పెళ్ళి చూపుల తతంగమేమో.....? ఉలిక్కిపడి వెనుదిరిగింది సుశీల.

(తెల్లటి చీర పొడుగునా నవ్వింది—

బారెడు జడా మెలికలు తిరిగిపోయింది—

తల్లోని మల్లెదండ ఒక్కసారిగా ఫకాలుమని నవ్వి మళ్ళీ వూరుకుంది.)

అకాత్తుగా వెనుదిరగడంవల్ల "ఖంగారేమిటోయ్" అంటూ గులాబీ తన చిన్ని చిన్ని ముళ్ళతో ఆమె పైటకొంగును పట్టుకుని వెనక్కు లాగింది..

"ఇప్పుడుకాదు—నీతో మరోసారి మంతనాలాడతాలే—"అంటూ గబగబా కొంగును విదిలించుకుని రెట్టింపు ఖంగారులో మాయమైపోయింది పాపం సుశీల......

"ఎదురుగుండా కూర్చున్న అమ్మాయికంటే చుట్టూ ఉన్న పూలబాలలనుచూసి సంతోషించి మానవయత్నంతో పెంచినఈతోటేఎంతోబాగుంది— పరమాత్మ స్వయంగా తన చేతులలో సృష్టించిన ఆ అమ్మాయికంటె" అనుకుంటూన్న పెళ్ళికొడుకు అనుకోని సుగంధ పరిమళాలు ఒక్క గాలి తెర మోసికొచ్చి మరో గాలి తెర తీసికెళ్ళి పోయేసరికి

తెల్లబోయి ఉక్కిరి బిక్కిరైపోయారు. వాళ్ళ సంబంధాలనోగానీ తేలేక—కూతురికి పెళ్ళి చేసెయ్యాలనే పట్టుదలలో ఉన్న భారతి తల్లి తండ్రులు అనుకోకుండా వన కన్యలా వచ్చి—ఇట్టే మాయమైన సుశీలవల్ల నిర్ఘాంత పడిపోయి తెల్లమొహాలు వేసేసిన వాళ్ళు బరువు వదిలిపోయిన నిట్టూర్పు వదిలేరు.......

నిశ్శబ్దాన్ని మధురంగా భంగపరచి, తిరిగి గంభీర నిశ్శబ్దంలోకి వాళ్ళందర్నీ గెంటేసి పోయింది సుశీల—

అనుకోకుండా ఉక్కిరి బిక్కిరైన వాతావరణం సర్దుకుంది.......

పెళ్ళి కొడుకు మనస్సు కూడా సుశీల వెంబడే వెళ్ళిపోవడంవల్ల మర్యాద కాస్సేపు అతన్ని ఆవగలిగింది. ఆపైన అతను లేచి నుంచున్నాడు.....

"వెళ్ళగానే ఉత్తరం వ్రాస్తాం—" అతని వైపు. పెద్దలు మాట వరసకి అంటున్నారు— వాళ్ళకి నచ్చింది కూడా సుశీలే కాబట్టి.....

"కట్నం పదివేలు—లాంఛనాలు యథావిధిగా జరిపిస్తాం......" పెళ్ళికూతురి తండ్రి చేతులు నులుముకుంటూ అంటున్నాడు. ఎంత వదిలితేనో గానీ లక్ష్మీదేవిలాంటి కూతురు మరొకళ్ళ ఇంటికి పోదు అనే బాధలో......

"ఆలాగే......" తలలూపుతూ వాళ్ళు వెళ్ళిపొయ్యే సమయానికి భారతీవాళ్ళ మేడమీద అద్దెకి ఉంటూన్న వనజని సమీపించి వణికిపోసాగింది సుశీల.

చాలాసేపు ధైర్యమిచ్చి కాస్త కాఫీ దానికి ముందుగా చల్లని పానీయాన్ని కూడా ఇచ్చి సుశీల సేద దీర్చి టెర్రస్‌మీదకు తీసికొచ్చి కుర్చీలో ఆసీనురాలు కావించి కారణాలూ, వివరాలూ అడిగింది తాపీగా వనజ—సుశీల ఖంగారును వినోదంగా పరికిస్తూ!!!!

"వాళ్ళ భారతికి పెళ్ళి చూపుల తతంగం కాబోలును జరుగుతోంది—నాకు తెలియక నేను వెళ్ళేనే.......అసలే ఆమెకు సంబంధాలు కుదరక వాళ్ళూ నానా అవస్థ పడిపోతున్నారు....వన్నేమైనా అనుకుంటారేమో......" నట్టుకుంటూ, నిట్టూర్పు నణచుకుంటూ చెప్పింది సుశీల!

సుశీలని ఆపాద మస్తకం పరికించి—"అవును పెళ్ళి చూపులే.......నీ అలంకరణ దానికి తగ్గట్టుగానే ఉందిలే......" నవ్వింది వనజ—

"ఛీ—ఏమిటా వాగుడు మాటలు—నే నసలే ఖంగారు పడుతూంటే—" అంటూనే ఖంగారుగా తన్ను తాను చూసుకుంది సుశీల—

తెలుపు చీర—

బారెడు జడా—

జడలో పువ్వులూ—

గళసీమలో మెరుస్తూన్న ఒంటిపేట గొలుసూ ఉలిక్కిపడింది...... "నిజమేనేవ్—" అంటూ పాపం........

"ఏం ఫర్వాలేదు—జరుగవలసిన పెళ్ళి చూపులు జరిగిపొయ్యాయి—ఇక మీ వాళ్ళని వెతుక్కుంటూ వెడతారులే......" నవ్వేసింది వనజ....

"ఛీ......ఛీ....పోవే—" వనజ ఎదురుగా అవడమైతే అంది గానీ—ఆతర్వాత నిజంగా వాళ్ళు వాళ్ళనీ—వీళ్ళనీ అడిగి తండ్రిని కలిసికున్నారని తెలిసి తెల్లబోయింది.....

38 వ పేజీ చూడండి

మెక్లీన్స్
పళ్లను అతితెల్లగాజేయును అని ఋజువు చూచుకోండి

1 దానిని తరమండి జిగటగా అంటుచున్న పొర తగులుచున్నదా? సహజ తెలుపును అది దాచివేయుచున్నది. ఇప్పుడు బ్రష్‌తో తోమండి. మెక్లీన్స్ ఆ పొరను ఎట్లు పూర్తిగా తొలిగించివేయుచున్నదో చూడండి.



2 దానిని రుచి చూడండి మీరు సరిగ్గా చవిచూచునట్టి జలదరించే పరిశుభ్రతగల రుచి, మెక్లీన్స్‌లోవున్న మూడు చురుకైన పదార్థములు పనిచేయుచున్న వనుటకు విదర్శనం...మీ పళ్లను శుభ్రపరచుచున్నవి, కాపాడుచున్నవి, తెల్లగా జేయుచున్నవి.



3 దానిని చూడండి మీ చిరునవ్వుల తెలుపును చూచుటలో మీ కళ్లే మిరిమిట్లు గొలుపును! మెక్లీన్స్ టూత్ పేస్టు మీ పళ్లను ఇంతకు ముందుకంటె ఎక్కువ అతి తెల్లగా జేయును. దీనిని మీరే ఋజువు చూచుకోండి!



మెక్లీన్స్—అతి తెల్లని పళ్లకోసం

MTP/1/P/1/63 - TL

ఏకలవ్యుడు

23 వ పేజీ తరువాయి

అది మొదటిసారి పెళ్ళి చూపుల రోజున శేఖర్ సుశీలను చూడడం......

రెండోసారి చాలా గమ్మత్తు సంఘటనలు జరిగేయి—

ఆవేళ శేఖరైతే సుశీలను పరీక్షించేడు కానీ—

పాపం—శేఖర్ని చూసింది అదాటుగానే తప్ప మళ్ళీ గుర్తు పట్టడం చాలా కష్టం సుశీలకి!!

ఊహాలమధ్యలో నవ్వుకుని సిగరెట్టు వెలిగించుకున్న శేఖర్—రెండోసారి—రెండోసారి కలిసికున్న పరిస్థితికి ఫకాలుమని నవ్వి, సిగరెట్టు పొగల మధ్య ఉక్కిరి బిక్కిరైపోయాడు—

ఆనాడు అలాగే ఉక్కిరి బిక్కిరి చేసేసింది తనను సుశీల.......

*   *   *

ప్లాట్‌ఫారంమీదకి ఇంజను బండిని జేరవేసే టప్పటికి మధ్యాహ్నం మూడు గంటలు దాటిపోయింది!

ఎండకు కళ్ళను చిట్లిస్తూ, పెట్టెనూ, బెడ్డింగునూ, చేతి సంచీనూ జాగ్రత్తగా దింపుకుని భుజాన్నున్న వాటర్ బేగ్‌ను సరిజేసికుంటూన్న ఒక యువతిని మరో నడి వయస్కురాలు ప్రశ్నిస్తోంది—

"మీవారు స్టేషనుకు రాలేదేమమ్మా?"

"నేను ముందరే చెప్పలేదుటండీ వారికి నిర్లక్ష్యం ఎక్కువని! ఆ చివరనుండి మెల్లి మెల్లిగా ఒక్కొక్క కంపార్టుమెంటునే వెతుక్కుంటూ వస్తారు!! జవాబిచ్చి ఇటువైపు తిరిగి చిన్నగా నవ్వుకుంటోందా యువతి.......

మొదటి ప్రశ్నకే తల నిటు త్రిప్పిన శేఖర్ ఆ ప్రశ్న అడిగిన నడి వయస్కురాలినీ, ప్రశ్నకు వచ్చిన జవాబునీ, ఆ యువతి ప్రక్కకు తిరిగి మనోహరంగా నవ్వుతున్న చిరునవ్వునూ చూసి ఈ విధంగా అనుకున్నాడు—

వెనకనుండి చూస్తుంటే నల్లత్రాచులాంటి జడా—

పొడుగుపాటి విగ్రహమూ—

పొడుగుకు తగ్గ హొందా—

కాస్సేపైనా సుఖాన్ని నోచుకోమని నవ్వుతూన్న తల్లోని మల్లెలూ— కలిసి ఇంత అందంగా ఉంటే ముందునుండి మరీ అందంగా ఉంటుంది కదా.......ఇంత అప్సరసలాంటి భార్య విషయం లోనూ అంతగా నిర్లక్ష్యాన్ని పాటించే ఆ ఋష్యశృంగుణ్ణి చూసితీరాలని నిర్ణయించుకుని ఆమె అలాత్తుగా ఇటువైపు తిరిగేసరికి ఖంగారుగా తలని విదిల్చి జేబులోంచి సిగరెట్టు పాకెట్టూ— అగ్గిపెట్టే తీసి సిగరెట్టు వెలిగించే యత్నంలో మునిగి పోతున్నట్లు నటించాడు—

"ఈ అమ్మాయి......ఈ అమ్మాయి ఖంగారు పడి, అతని మనస్సు— పెళ్ళి చేసేసుకుందా" అని దిగులుపడిపోయింది ...... "అసలీమె ఆనాడు అదాటుగా తను పెళ్ళి చూపులనాడు చూసిన వనకన్యే అని నిర్ధారణ ఏమిటీ" అనుకుని తిరిగి ఆమెను పరికించసాగేడు ఓరకంటితో......

"చలాకీ కళ్ళూ, కొంటెతనం పోతూన్న ఋగలో నుడులూ. కొటూ చినటు గా బెదిరిస్తూ న

ఎర్రటి పెదవులూ, పెదవుల చివరలలో ఒలికి పోతూన్న నవ్వూ—గాలిపాలకు ముందుకు ఉరుకుతూన్న చిరువెంట్రుకలూ — గంభీరాన్ని ఎక్కడో కాస్తంత అరువు తెచ్చుకుని జాగ్రత్తగా దాచుకొన్నట్లున్న కనుబొమలూ—'' అన్నీ ఈమే ఈ వనకన్య అంటూ వంతపాడేయి......

అమెనేతప్ప మరో కన్యని చేపట్టనని ప్రతిన బూనిన శేఖర్‌కి మనస్సు అమె చెయ్యిని ఎవరో పట్టుకోవడం అయిపోయిందని తెలిసేసరికి తెల్లబోయి దిగులుపడి పోయింది......

ఓరకంటితో తన్ను పరిశీలించే ఆకారాన్ని మరోసారి ''ఏమిటీ నీ గొడవ'' అన్నట్లుగా రెట్టించి చూసింది సుశీల.

ఏమీ లేదన్నట్లు నటించబోయి ఉలిక్కి పడ్డాడు ఏకలవ్యుడు శేఖర్.

''ఆమే—ఆమే'' అనుకుంటూ......

నటకులకేగానీ, నటనను గూర్చిన వివరాలు మరి యొకరికి తెలియవు........పూడిపోతూన్న కొసలని అల్లుకుంటూ ఇటువైపు తిరిగి, ఆ అబ్బాయిని చూసి—''నటకుడేనే'' అనుకుంది సుశీల మనస్సు!!

కూతకూసి రైలు ప్లాటుఫారం విడిచి పెట్టేసింది—ముందు చెప్పకుండా నేనే పనులూ చేయు నన్నట్లు ....

ఇంతకుముందు ప్రశ్నించిన నడి వయస్కురాలు రైలు కదులుతూండేసరికి — సదరు వనకన్య భర్తగారిని చూడకపోవడంవల్ల—''మీ వారు రాలేదేం జాగ్రత్తమ్మా'' అంటూ ఆఖరిసారి వీడ్కోలు తీసుకుంది కదిలిపోతూన్న రైలోంచి.

ఆవిడ కనిపించేవరకూ రుమ్మాలు వూపి నవ్వుకుంటూ పోర్టరును పిలిచి ''హైదరాబాదు పోవాలి. అవతలి ప్లాట్‌ఫారంమీద వీటి నట్టే పెట్టు'' అంటూ కాంటీన్‌కి పోయింది అప్పుడే మేల్కొన్న ఆకలికి నవ్వుకుంటూ అసలు సుశీలా నామధేయురాలైన శేఖర్ దృష్టిలోని వనకన్య!

ఋష్యశృంగుడి కోసమని ఎదురు చూడబోయిన శేఖర్ అసలు వనకన్యే ఎటో పోయేసరికి ఎటూ పాలుపోక నిలబడిపోయాడు దిగాలుగా.

నవ్వుకుంటూ తిరిగి వచ్చే సుశీల తన సామానులని జాగ్రత్తగా కావలా కాస్తూన్న ఇందాకటి అబ్బాయిని చూసి, లోలోపల నవ్వుకోవడం మానేసి వ్యవహారం ముదురుతున్నట్టుందే అనుకుంది......

లోలోపల విషయాలన్నీ బయటకు తెలియవు.

నవ్వూ, ఆశ్చర్యమూ, క్రోధమూ తప్ప! రెండో తెగలో జేరిపోయిన నవ్వును, కోపాన్ని గుర్తుపట్టి గుర్తించినట్టుగా తప్పుకోపో(బో)యాడు శేఖర్!

కథల పుస్తకం తిరగవేస్తూ అతని ఉనికిని గుర్తిస్తూనేఉంది అతనిని ఎక్కడో చూసినట్లు గుర్తుకు రాగా......

రెట్టిస్తూన్న జ్ఞాపకాల పుటలు అంతకు వేయి రెట్లు వేగంతో మూసుకుని పోయాయి వస్తూన్న ట్రైను చూస్తూనే.....

అందుకున్న సామానులను భద్రంగా సర్ది పరిసరాలను చూసికుంది సుశీల!

ట్రైను ఏదో చిన్న స్టేషనులో ఆగకుండానే వెళ్ళిపోయింది.......

అంతవరకూ సుశీలనే చూపులతో అనుసరిస్తూన్న ఒక అమ్మాయి సుశీల ఆమె వైపు చూసేసరికి చిన్నగా నవ్వింది పరిచయానికి నాంది గీతంగా.......

నవ్వు వెనకగా తాను సర్దుకుంటూ కొంచెం చోటు చేసి రండి—కూర్చోండి — అంటూ ఆహ్వానించింది ..... పరిచయంలో రెండో మెట్టు — స్నేహంలో మొదటి మెట్టు అన్నమాట.

సర్దుకుని కూర్చుంటూనే మాటల్లోకి అవలీలగా దిగిపోయింది సుశీల.......

ఎక్కడ వరకూ పోతున్నారో ఒకళ్ళ కొకళ్ళు తెలుపుకుని ఏ పనిమీద వెడుతున్నారో తెలుసుకోవలసి వచ్చేసరికి—కిటికీలోంచి బయటకు చూస్తున్న సుశీల—''అయితే మీ వారి ఉద్యోగం ఏలూరులోనా? అక్కడ మిమ్మల్ని రిసీవ్ చేసికుంటా రన్నమాట!'' నవ్వింది.

''మరి మీరు హైద్రాబాదు ఒంటిగా వెడుతున్నారు.....మిమ్మల్ని తీసుకు వెళ్ళే వాళ్ళూ....'' నసిగింది పాపం క్రొత్తగా పరిచయమైన రైల్లో స్నేహితురాలు.......

''నన్నూ—మా వారే రిసీవ్ చేసికుంటారని అనుకుంటున్నారా? ఇంటికి వెళ్ళి ఆయనని నేనే లేపాలి.....కుంభకర్ణుడు నిద్రలో అన్నమాట'' దొంగ నవ్వు పెదాలమీద తారట్లాడింది.

''ఇంతకీ మీరూ......''

''నేనా—నేను ఏదో బి. య్యే. పాసై పెళ్ళి చేసేసుకున్నాను.......ఇప్పుడు అన్నగారింటికిమండి మళ్ళీ వెళ్ళిపోతున్నాను.......ఈమధ్య మా చుట్టాలింట్లో పెళ్ళి జరిగింది లెండి—మా వారు చీఫ్ ఇంజనీరుగా పని చేస్తున్నారు. సెలవు దొరకక నన్నే పంపేరు........ఇంతకీ స్టేషనుకు కారు పంపుతారో. అదీ మరిచిపోతారో నాకు అనుమానమే'' ఏదో బంధువులై పోయినట్లే చనువుగా మాట్లాడేస్తూ, తన విషయాలన్నీ చెప్పేసింది సుశీల.....

''పాపం—ఏలూరు హైస్కూలుల్లో హెడ్మాష్టరుగారి భార్యనని చెప్పుకున్న రైల్లోని క్రొత్త స్నేహితురాలు సుశీల మొగుడు ఒక ఆఫీసరనీ కారూ, మేడా,వ్యవహారం గలవారనీ,తెలిసుకుని మొహం ముడుచుకుని ఆపాదమస్తకమూ సుశీలను పరీక్షగా చూడ నారంభించింది. ఎక్కడేనా పట్టుబడుతుందేమో అనీ.......

ఆవిడ మనస్సును ఎప్పటి కప్పుడు మొహం నీడల్లో చదివేస్తున్నా, తన కేమీ తెలియనట్లే—''చలి ప్రాణం—కొరికేస్తోందండీ......'' నవ్వుతూ పమిటను నిండుగా కప్పేసుకుంది మెడని—మెడలోని నగలనూ పరిశీలించడానికి వీలు లేకుండా...

ఆ క్రొత్త స్నేహితురాలి విషయం కని పెట్టేసింది.......ఈవిడకి నగలులేవన్న మాట అనుకుంటూ....అడగబోయేసరికి సుశీలే కలియజేసుకుని—

''డిఫెన్సు ఫండ్‌కి ఆఫీసర్ల భార్యలు నగలివ్వడం ఒక గొప్పై పోయింది........గొప్పగా మా వారు కారులో వెంటేసుకుని వెళ్ళి నగలన్నిటినీ ఇప్పించేరు......ఇదిగో మళ్ళీ—అన్నయ్యా అమ్మా కలసి ఏమిటో చేయించి పంపేరు...... ఇవీ ఇచ్చేస్తాను'' ఎదుటి ఆవిడ మెడలో మెరిసి పోతూన్న నెక్లసును చూస్తూ అంది సుశీల. ఇందులో కూడా నీదే ఓటమి అన్నట్లు!

పది నయా పైసల బిళ్ళంత మొహాన్నీ దమ్మిడీ కాసంత చేసుకుని ఏదో నవల తీసి చదివేయడంలో మునిగి నట్టు నటించింది పాపం ఎదుటి ఆవిడ!!

ఇంటిల్లిపాదికీ ఆనందం చేకూర్చే
ఆంధ్రసచిత్రవారపత్రిక
తప్పక చదవండి !

నిరాల
సబ్బు
ఉతుకు పనిని
సులభము
చేయును
సమృద్ధియగు నురుగు ధర్మమా అని

పొదుపు
ఎందుచేతననగా ఒకే ఒక్క బారుతో ఎక్కువ బట్టలు ఉతుక వచ్చును.

మేలురకము



అందులో శుభ్రముచేసే గుణము యెక్కువగా నుండుటచే తెల్ల బట్టలు మరింత తెల్లగాను, రంగు బట్టలు ప్రకాశవంతముగాను చేయును.



తుంగభద్రా ఇండస్ట్రీస్ లి., కర్నూలు.
ASP/N-4

ఏకలవ్యుడు

సుశీల ముంచుకొస్తూన్న నవ్వును పెదాలతో నొక్కిపెట్టి తనూ కిటికీలోనుండి బయటకు చూడనారంభించింది.......

సంధ్యా తిమిరాలు అలముకున్నాయి—పక్షులు ఎప్పుడో గూళ్ళకి చేరుకోవడం అయిపోయినట్లుంది నక్షత్రాలని ముందుగా పంపి, అసలు సంగతి తెలిసికొని తనూ మెల్లి మెల్లిగా, కొద్ది కొద్దిగా తొంగి తొంగి చూస్తున్నాడు చందమామ మబ్బు పరదాలు మెల్లి మెల్లిగా తప్పించుకుంటూ. ఏలూరు స్టేషనులో చెప్పకుండానే దిగిపోయింది ఆ అమ్మాయి. రైల్లో పరిచయానికి రైల్లోనే భరత వాక్యం పాడ కుంటున్నట్లుగా.......

నవ్వుకుంటూన్న సుశీల అదే స్థలంలో మరొక వయసు మళ్ళిన ముత్తయిదువు సర్దుకుని కూర్చుంటూండడం చూసింది.......మదిలో మరో కొంటె వూహ మెదిలింది—నవ్వుకుంటూ తనని చూసిన సుశీలను చూసి తనని చూసే నవ్విందనుకుని ఆవిడ స్నేహం కలిపేసింది......

కొంచెంసేపు కాలం వ్యర్థం అయేక—"పుట్టింటినుండి అత్తింటికా? అత్తింటినుండి పుట్టింటికా? ఎక్కడనుండి ఎక్కడకు వెడుతూన్నట్లట??" నవ్వింది ప్రశ్నల మధ్యనుండి చొరవ చేసికుని......

సిగ్గును కొద్ది కొద్దిగా ప్రదర్శిస్తూ—"అత్తింటినుండి......." మరిక సిగ్గు పలకనీయ లేదన్నట్లుగా ఆపేసింది.......

మరో విషయం మునిగి పోతున్నట్లు గుర్తుకు రాగానే "మీ రెంతవరకూ?" అని ప్రశ్నించింది ఆదుర్దాగా సుశీల.....

"అబ్బే వచ్చేదే ......నూజివీడులో దిగిపోతాను. మా పెద్దపిల్ల నిక్కడికి ఇచ్చాం—ఏదో సుస్తీ చేసిందని అర్జంటుగా కబురందేసరికి—అనుకోకుండా బయల్దేరే......."

తలని తాటించుకుంటూ హమ్మయ్య అనుకుంది సుశీల పూర్తి స్వగతంలో—

"మీరు?.......?" తిరిగి ప్రశ్నించింది సుశీల నావిడ.......

ఈసారి పెద్ద శ్రమ లేకుండానే అల్లేసింది కథని సుశీల.......

"విజయవాడలో మావారు వచ్చి కలుస్తారు... అక్కడే ఆయన దిగిపొమ్మంటే దిగిపోవాలి—లేపోతే తిన్నగా మద్రాసు పోవాలి......" అబద్ధం ఆడడంలో నాలిక మెలితిరిగింది.

"అయ్యో—ఇది హైద్రాబాదు పోతుందే..... మద్రాసుపోదు......" ఖంగారు పడిపోయిందావిడ చిన్నపిల్ల సుశీల అమాయకత్వానికి......

"అవునవును.......మరిచిపోయ్యాను — మూడు వంతులు విజయవాడలో దిగిపోవాల్సి ఉంటుంది అనే ధైర్యంతో ఇది ఎక్కేసే—"నని నవ్వింది.

ఈమె మాట్లాడుతున్నది శ్రద్ధగా వినాలని అనిపించినా వినిపించక నవలా పఠనంలోనూ—పిల్లల సంరక్షణలోనూ—రాజకీయాల చర్చల లోనూ మునిగిపొయ్యారు మిగత ప్రయాణీకులు. అందరినీ ఓ రకంటితో పరిశీలిస్తున్నా—తన వెనుకనే కూర్చుని కిటికీలోనుండి బయటకు చూస్తున్నట్లు నటిస్తూన్న ఇందాకటి ఏకలవ్యుడిని మాత్రం చూడలేదు సుశీల.

"ఏదో పిల్ల సుఖపడుతుంది కదా అని చూసి చూసి కలవారింట్లో ఇచ్చాం బోలెడు కట్నం పోసి......ఆడబిడ్డలూ, మరదులూ ఉంటే అదో బాధ అని ఏకైక పుత్రుడు కాబట్టి ఆడపిల్లలు లేకపోవడంవలన చాలా గారంగా చూసికుంటుంది అనుకున్నాం.......తల్లీ, కొడుకూ కలిసి నరకాన్ని చూపిస్తున్నారమ్మా దానికి......" వాపోయింది పాపం. నూజివీడులో దిగిపోవనున్న ఎదుటి ఆవిడ.... బాధ కంఠంలో సుళ్ళు తిరిగింది—చెమర్చిన కళ్ళను తుడుచుకుంటూ అంది పాపం.

"బాధపడకండి — విధి వ్రాతకి తల వొగ్గవలసిందే .... మా వాళ్ళూ మీలానే అనుకుని మా అత్తయ్యకు హడలిపోయి అసలైన మేనరికం వదిలి మరో సంబంధానికి పోబోయారు. సిగ్గు తెరల మధ్య మా బావని అంత పరీక్షగా ఎప్పుడూ చూడకపోయినా, లీలగా ఆయన ఆకారాన్ని మనస్సులో చిత్రించుకోవడంవల్ల మా వాళ్ళు మరో సంబంధం వెతకబోయేసరికి హడలిపోయాను —చివరికి వీళ్ళను వప్పించి చేసుకున్నాను. నాకు నచ్చింది చెయ్యండి స్వర్గం నిర్మించుకుంటాను. అందులో — అని చెప్పి!!! లేస్తూంటేనే అత్త

"ఇద్దరు పెళ్లాలుంటే శిక్ష వేయాలా? అక్కర్లేదా?" ఒక రాజకీయవేత్త ప్రశ్న.

"ఎందుకూ వేసే శిక్ష, జంట అత్తగార్ల పోరుకి ఆ పెద్దమనిషి సన్యాసం పుచ్చుకుంటూ" డన్నాడు ఓ రచయిత.

మూతి విరిచేది......కనిపిస్తే కళ్ళు చికిలించేది...... నేచేసిన ప్రతీ పనిలోనూ వంక లెన్నేది ...... పద్దనాళ్లెప్పుడూ పెద్దవాళ్ళు కారని భరించిన కొద్దీ మితిమీరిపోయింది గొడవ .... కొన్నాళ్ళకి కొడుకును కూడా తనవైపు త్రిప్పుకుంది........

మంచితనం గుర్తించని వేళల్లో అది దండుగ అనిపించి—పద్ధతి మార్చేశాను......ఎంతసేపూ నవలలతో కాలక్షేపం చెయ్యడం — వేళకి వంటింటిలోకి వెళ్ళి చూసి వంట పూర్తి కాకపోతే బజారు నుండి ఏదైనా తెప్పించుకుని తినెయ్యడం — మనుష్యుల సమక్షంలోనే నేను నా కెవరూ లేనట్లు ప్రవర్తించడం ఇవన్నీ చూసి మొట్టమొదట నిర్ఘాంతపోయారు—

మరీ సాధించింది పాపం ఆవిడ తన నోటి గొప్పను చాటుకునే నిమిత్తమై.....

మగవాడిననిపించుకున్నారు చెయ్యిని కూడా విదిల్చి చివరకు ఆయన కూడా—వ్యవహారం వంకర తిరిగింది.....పుట్టింటికి పోవటల్లేదు—అత్తింట్లో నడ్డివంచి పని చెయ్యడంలేదు—

ఘోష ఎక్కువయ్యేసరికి పూర్తిగా మౌన వ్రతాన్ని అవలంబించేసేను—

అదే రోజుల్లో తీవ్రంగా జ్వరం వచ్చింది ఒకసారి.......తిండి సరిగ్గా లేక — ఎంత తల్లిని వెనక వేసికుని వచ్చినా ఏరి కోరి.....చేసికున్న నన్ను ఎలా వదులుకుంటారు! అప్పటికే స్వర్గ నరకాలని రెండింటినీ చూపించేను—

ఓ రోజు కొడుకు ఖంగారు పడిపోయి ఆవిడని కూడా గదిలోకి తీసుకుని వచ్చి గది శుభ్రం చెయ్యాలనీ, కిటికీ తెరలు మార్చాలనీ చూపిస్తూంటే కలవరించినట్లుగా అన్నాను — "మీకు మీ తల్లి ముఖ్యం — అనవసరంగా మిమ్మల్ని వేరు చేసిన పాపం నాకెందుకు. నేవెళ్ళిపోతాను ముందుగా— మరో అమ్మాయిని — అత్తయ్య మెచ్చుకున్న అమ్మాయిని చేసుకుని కనీసం ఆమెనైనా సుఖ పెట్టండి...." అని !

మరో రోజు—

"ఇందులో ఏ పాపం ఆమెకి అంటనివ్వకండి —ఆమె స్వభావమే అంత.... అత్తయ్యకి ఏ పాపం లేకుండా చెయ్యి భగవంతుడా — ఇదే నా చివరి కోరిక—" అని అన్నాను....

కొద్దిగా లొంగి వచ్చింది వ్యవహారం—

అహర్నిశలూ మంచం దగ్గరే ఆయన కూర్చునే వారు కళ్ళల్లో వత్తులు వేసుకుని—

జ్వరం తగ్గాక ఆయనవైపు దిగాలుగా చూసి "ఎందుకిలా బ్రతికించేరు నన్ను .... ? చివరికి మిమ్మలందరినీ విసిగించడానికా నేను బ్రతకవలసింది"అని ప్రశ్నించేసరికి మనిషి పూర్తిగా మారిపోయారు...."

కళ్ళల్లో భావ ప్రకటనలూ, ఆ చెప్పే తీరూ చూస్తుంటే ఆవిడకి నిజమేననిపించింది— కొన్ని కొన్ని సందర్భాల్లో కూతురితో తలుచుకుని పోల్చుకుని కంట తడిపెట్టేసింది .... అనుకున్న నూజివీడు రానే వచ్చింది .... "వెళ్ళొస్తాను — జాగ్రత్తగా నిర్వర్తించుకు వచ్చి సుఖపడుతున్నావు— —అదృష్టవంతురాలివమ్మా — మా అమ్మాయికి కూడా ఎప్పుడు పోతాయో చెడ్డరోజులు—" పమిట కొంగుతో కళ్ళని వత్తుకుంటూ దిగిపోయింది—

ఆవిడ దిగిపోయేవరకూ ఆపుకున్న నవ్వుని ఆవిడ వెళ్ళిపోయ్యేక ఆపుకోలేక నవ్వేసింది సుశీల.. తీరికగా కూర్చుని, నవ్వుకుంటే పిచ్చిది అని అనుకుంటారని — చేతిలోని పుస్తకం చూసి మరీ విరగబడి నవ్వుకుంది.

ఆ సందర్భంలో దిగి బయటకు పోయి నవ్వుకున్నాడు ఏకలవ్యుడు 'ఏది నిజం' అనుకుంటూ.. సంతోషం — ఆదుర్దాల మధ్య నవ్వు ఆత్రుతగా వచ్చి నలిగిపోయింది.

సుశీల పెదవులు ఇంకా నవ్వుకుంటూనే ఉన్నాయి ట్రైను బయల్దేరడం—

ఎవరో ఒకావిడ సుశీల వయస్సులోనే ఉన్నా నలుగురు పిల్లల్ని వెంట బెట్టుకుని సర్దుకుని కూర్చోడం జరిగిపోయింది... ఆలోచనా తరంగాలలో తేలియాడుతూన్న సుశీల చేతిలోని పుస్తకాన్ని లాకుంటూన్న ఆవిడ చిన్నారి కొడుకును చూసి—

ఎదురుగా కూర్చున్న వాళ్ళు వింతగా పరికిస్తున్నారు— ఈ లోకంలోకి దిగిన సుశీల ఆ చిన్న పిల్లాడిని మరిపించి పుస్తకాన్ని దాచిపెట్టుకుంటూ ఆవిడతో మాటలలోకి దిగింది... మాట వరసకు మళ్ళీ ఏం మాట్లాడుతుందో అని చెవులు రిక్కించుకున్నాడు వెనక సర్దుకుని కూర్చుంటూ ఏకలవ్యుడు....

అదే కంపార్టు మెంటులో ఇంతవరకూ ఉన్న మరో బృందం వీళ్ళ దగ్గరకు చేరింది .... ఆవిడ చాలా పెద్దావిడ .... పిల్లలందరికీ చిన్నతనంలోనే పెళ్ళిళ్ళు చేసేసిందట చేతులు దులుపుకుని కూర్చుందామని.... ఒక్కొక్క అల్లుడే పెడుతూన్న బాధలు చూసుకుని, హాయిగా ఉండక వీళ్ళకి చిన్నతనంలోనే పెళ్ళిళ్ళు చేసి వీళ్ళ నెత్తి మీద కుంపట్లు పెట్టి తననెత్తిన ఇంతబరువును ఎత్తుకున్నానంటూ వాపోయింది ఆ తర్వాత !

ఆవిడ చరిత్ర విన్న సుశీల పాపం అని నిట్టూర్చుకుని కథకోసం మనస్సును కంచికి పంపింది—ఇదే ... ములో నలుగురు పిల్లల్ని సుశీల వయస్సులో ... ఆవిడ కూడా అవునంటూ తన కష్టాలను కూడా వివరించుకుంటూ౦టే వింది.. కంచి నుండి సుశీల మనస్సు తిరిగి వచ్చింది కథని వెంటబెట్టుకుని ! !

ఇద్దరూ ఎవరి స్వీయకథలు వాళ్ళు వివరించుకుని— ఎదటి వాళ్ళనుండి కొంచెం కన్నీళ్ళా— ఇంకొంచెం ఓదర్పు మాటలూ ఒకరి నుండి ఒకరు పొంది— కలసి కట్టుగా సుశీలని అడిగేరు.

"మీదే ఊరమ్మా— ?"—

"నీపేరేమిటి— ?"

"ఏ ఊరుకు పోవాలిట ?"—

కలసి కట్టుగా మొదలెటిటి యుగళ గీతం ఒకరి తర్వాత ఒకరు ప్రశ్నించేరు—

తల నిటుత్రిప్పి అటుత్రిప్పి అన్నీ విని నవ్వేసింది సుశీల—

ఏకలవ్యుడు ఊపిరి బిగపెట్టుకుని కూర్చున్నాడు—

తల నిటు ఒకసారి అటు ఒకసారీ వరుస క్రమంలో త్రిప్పుతూ ఎవరి ప్రశ్నకి వాళ్ళ సమాధానాల నిచ్చింది .. కావలసిన సమాచారం దొరకలేదు—

'ప్చ్' అనుకోబోయి లోపలికి శబ్దాని మింగేసి పెదాలు విరుచుకున్నారు—

ఏకలవ్యుడు నిట్టూర్చుకున్నాడు ...

ఏమీ ఎరగని దానిలా ఓసారి చూసి తల మెల్లిగా వంకించుకుని మొదలెట్టింది సుశీల— "ఇంతకీ మీకు కావలసిన వివరాలు మీ ప్రశ్నలకి నేనిచ్చిన జవాబులవల్ల దొరకలేదుగదూ... సరే— మానాన్నగారు ఇనప్పెట్టెని తెరవడం, డబ్బు లెక్కపెట్టుకోవడం అనేదాన్ని అసహ్యించుకుంటారు కాబట్టి మేమింత గొప్పవాళ్ళం అని చెప్పలేను— నా తర్వాత మరో ఇద్దరి తమ్ముళ్ళని నాకు అందించి— ముచ్చటగా ముగ్గురునీ చూసి మా అమ్మ మురిసిపోతూన్న టైములో క్యాంప్‌కి వెళ్ళాలి అంటూ హాస్పిటల్లో జేరి ఫామిలీ ప్లానింగ్‌ని ఆచరించడంలో ప్రప్రథములైనారని— మాకు ఓ వారం రోజుల తర్వాత తెలిసింది అనుకోండి—" చెబుతూనే గంపెడు పిల్లల్ని కని ఆ గంపని మోస్తున్నా గంప గయ్యాళితనం వదలని ఆ అతివ లిద్దరూ కలిసి సుశీలని ఉరిమిచూడబోయి ఖంగారులో ఒకళ్ళ నొకళ్ళు ఉరిమి చూసుకోవడం గమనించి— ఉబికి వస్తున్న నవ్వును పళ్ళతో ఓసారి నొక్కి పెళ్ళి— కథనంలో సాగిపోయింది— "ఇక నేను ఎమ్మే. రెండవ సంవత్సరం చదువుతున్నాను— ఇప్పటికీ మా అమ్మ ఇక పెళ్ళి చేసెయ్యండి మీ అమ్మాయికి అని నాన్నను పోరుతూనే ఉంటుంది .. మా నాన్నకి మాత్రం ఇవేమీ పట్టవు....'చిన్న తనంలో పెళ్ళి చెయ్యడం—వాళ్ళు ఓ పదిమందిని కనడం— ఆ పిల్లల్ని సముదాయించుకుంటూ — ఆ భర్తగారికి సేవలు చేసికుంటూ— రెండు పూటలూ కడుపునిండా అన్నమూ.... ఇంకో రెండు పూటలు కడుపు పెరిగేలా టిఫెనూ— రాత్రి ఏడింటికి నిద్రమొదలెట్టి సుబ్బరంగా ఏ ఆరింటి వరకూవో తిన్నది అరిగేదాకా నిద్రా ఆ తర్వాత టిఫెనూ— అది అరిగి ఆకలి వేసేవరకూ చాకిరీ ఆ తర్వాత భుక్తాయాసవు నిద్రలో అన్నం అరగ కొట్టుకుని తిరిగి మధ్యాన్నం టిఫెనూ— అమ్మలక్కలతో పుక్కిటి పురాణాలూ— పక్కింటావిడ మీదనేరాలూ చెప్పుకుని కడుపులు ఖాళీ చేసుకుని శ్రమపడి వండుకుని తిరిగి తిండీ — మళ్ళా నిద్రా ఇదంతా అసహ్యం.... హాయిగా చదువుకోనీ— తప్పని విషయాలు—ఆఖరున తప్పకుండా నెరవేరుస్తానూ "అన్నారు"— ముగించింది సుశీల—

సుశీల ముగించే ముందే— సుశీల వయస్సులోని ఆవిడ మూతిని బిగించుకుని కూర్చుంది.... ఎదుటి ఆవిడ మొహాన్ని ముడుచుకుంది — ఇంతలో అవతల మొదటి ఆవిడ నాలుగో పిల్లాడు గొడవ చేస్తుంటే తప్పనిసరై చిన్న బోయిన వదనంలో మరీ చిరాకుపడి అటు పోయింది— రెండో ఆవిడ ఈ గడబిడలో ఆవిడ సీటుకు వెళ్ళిపోయి మాటిమాటికీ సుశీలను మింగేద్దామని నోరు తెరవడం— మళ్ళా సుశీల తన నోట్లో పట్టదనో —ఏమో— ముడీ చేసికోవడంతో అవస్థ పడిపోతోంది.... ఈసారి ఖాహాటంగా నవ్వేడు ఏకలవ్యుడు హాయిగా గుండెనిండా గాలిపీల్చుకుని—

వెనుదిరిగి ఉక్కిరి బిక్కిరైంది సుశీల—

ఇటీ పూర్వం రైలు రాకతో రెట్టింపు వేగంతో మూసుకుని పోయిన జ్ఞాపకాల పుటలు సంఘటనలు ఎదురుగాలికి ఒక్కటొక్కటిగా కదులుతూ వో చోట ఆగిపోయాయి.... కారణం అక్కడ ఓ కొంటె అబ్బాయి నవ్వి లీలగా కదలాడి పోయాడు వేవేగంగా అడుగులు వేసికుంటూ....సిగ్గుతో కుంచించుకుని పోయింది....

ఎల్లా జేరిందో రైలు మొత్తానికి హైదరాబాదును జేరింది— ఈ విషయాన్ని సుశీల చూడలేదు— సిగ్గులో ముకుళించుకుని పోయింది కాబట్టి ! ! !

సుశీలని రిసీవ్ చేసికుందామని వచ్చిన సుశీల అన్నయ్య రామం ఏకలవ్యుడిని గుర్తుపట్టి "ఇతను ఇతను" అంటూ సుశీలతో నట్టుకుని దిక్కులు లెక్కబెట్టే సుశీలని తెల్లబోయి చూస్తూంటే—అతనే పలకరించాడు—'ఎనిమిదికి బదులుగా ఏడు దిక్కులనే లెక్కకట్టి పొరబాటు పడ్డానా ? అని నాలిక కరుచుకుని తిరిగి లెక్కపెట్టి ఒకవేళ "సప్త దిక్కులు— అష్టబుుషులా" ఏమో అనుకుందే గానీ ఏకలవ్యుడు నిలుచున్న దిక్కులను లెక్కపెట్టలేదనే విషయాన్ని మరిచి పోయింది....

"అతని తల్లి తండ్రిలకి ఇష్టం లేకపోతే నా కూతురిని ఇవ్వను—" సుశీల నాన్న పట్టింపూ

"నా ఇష్టంలేందే ఆ పిల్ల ఈ గడప తొక్కిందా ?" అంటూ ఏకలవ్యుడి కన్నతండ్రి బెదిరింపులతో కాలం కరుకుగా గడిచి పోతోంది—

అనుకోకుండా సినిమాలో విలన్ హఠాత్తుగా నాయకీ నాయకులను కలిపినట్లు వో గోడ్ వైడ్ రోమియో ఇద్దరినీ కలిపేశాడు—ఇద్దరూ బలంగా ప్రమాణాలు చేసేసికుని దేవుడి గుళ్ళోకి పోయి కలసి కట్టుగానూ— విడి విడిగానూ భగవంతునికి మొక్కుకున్నారు— ఏం'... చాలా.... ?" అంటూ శేఖర్ మనస్సు సిగరెట్టు వేలిని కాల్చబోతోంటే ఆతన్ని కుదిపి లేపి కథని ముగించింది....

* * *

ఉలిక్కిపడివెలుపలి ప్రపంచంలో పడినశేఖర్‌ని—

"ఏమండోయ్— శ్రీవారూ—" అంటూ ఏదో ఓ చిన్న మాటుంది ఇటురండి అంటూ వంటింట్లోకి పిలిచి పీటవేసి కూర్చోబెట్టి— అన్నం వడ్డించిన వెండికంచం ముందుకు తోసి—

"ముందు ప్లేటు ఖాళీ చెయ్యండి— నే చెప్పే మాటలు అద్దుకుంటూ"— అంటూ కూర్చోబెట్టేసింది సుశీల—

గతంలో పచార్లు చేసిన మనస్సు పరధ్యానంగా పచార్లు చేస్తూండడం చూసి "ఓయ్— లవ్యుడుగారూ— ఓ పాట పాడేనంటే జాగ్రత్త! పరధ్యానం వదలి మరీ ధ్యాన నిమగ్నులై పోతారు —అని బెదిరించింది—

"దానికేం.... మాటలు అట్టేపెట్టి ఓ కమ్మటి కథ చెప్పకూడదూ ? కథలల్లడంలో పాటిలేని మేటివి ?"— వెనకటి సంఘటలనని త్రవ్వి వెక్కిరించేడు ఏకలవ్యుడు శేఖర్—

నవ్వుతున్న సుశీల బుగ్గలు గులాబీ మొగ్గలయ్యాయి—

పెదవి మీద మల్లె పూవులాంటి దరహాసం వెలువడింది—

పద్మ దళాయిత నేత్ర సొగకన్నులు వాల్చేసింది—

సంపెంగవంటి ముక్కు మరీ వంగుని ముడుచుకుని పోయింది.—

"వన కన్యకి అన్నీ పువ్వుల ఆభరణాలే" అనుకుని ముసిముసిగా నవ్వుకున్నాడు— వనకన్యక వరుడు ! ! ★

" వచ్చి రాగానే వేయడం తెలీదుటమ్మా .... పైగా అడగాలా ఈ వెధవ ముష్టి . .."